


## హోలిస్పిరిట్ పవర్ మినిస్ట్రీస్, రేణిగుంట

# వీపు

**మూలవాక్యము:** యెషయా 50:6 కొట్టువారికి నా వీపును అప్పగించితిని. వెంట్రుకలు పెరికివేయువారికి నా చెంపలను అప్పగించితిని. ఉమ్మివేయువారికిని అవమానపరచువారికిని నా ముఖము దాచుకొనలేదు.

**ఎవరి వీపునకు దెబ్బలు:**

**బుద్ధిహీనుల వీపులకు దెబ్బలు:**

1. సామె 10:13 వివేకుని పెదవులయందు జ్ఞానము కనబడును. బుద్ధిహీనుని వీపునకు బెత్తమే తగును.
2. సామె 19:29 అపహాసకులుకు తీర్పులును బుద్ధిహీనుల వీపులకు దెబ్బలును నియమింపబడినవి.

**మూర్ఖుల వీపులకు దెబ్బలు:**

3. సామె 26:3 గుఱ్ఱమునకు చబుకు గాడిదకు కళ్లెము మూర్ఖుల వీపునకు బెత్తము.

**బుద్ధిహీనుల వీపులకు, మూర్ఖుల వీపులకు రావలసిన బెత్తము దెబ్బలు క్రీస్తు అనుభవించినారు:**

కీర్తన 129:3 దున్నువారు నా వీపుమీద దున్నిరి. వారు చాళ్లను పొడుగుగా చేసిరి.

**మన పాపములు వీపు వెనుక తట్టు పారవేశారు:**

యెషయా 38:17 మిక్కుటమైన ఆయాసము నాకు నెమ్మది కలుగుటకు కారణమాయెను. నీ ప్రేమచేత నా ప్రాణమును నాశనమను గోతి నుండి విడిపించితివి. నీ వీపు వెనుకతట్టు నా పాపములన్నియు నీవు పారవేసితివి.

**పాపులు నరకం నుండి పరలోకానికి వెళ్లడానికి క్రీస్తు తన వీపును దారిగా చేశారు:**

యెషయా 51:23 నిన్ను బాధపరచువారిచేతిలో దాని పెట్టెదను మేము దాటిపోవునట్లు క్రిందికి వంగి సాగిలపడుమని వారు నీతో చెప్పగా నీవు నీ వీపును దాటువారికి దారిగాచేసి నేలకు దానిని వంచితివి గదా వారికే ఆ పాత్రను త్రాగనిచ్చెదను.

**మనకోసం ప్రభువు తన వీపును అప్పగిస్తే మనము ఏమి చేస్తున్నాము:**

**దేవునికి ముఖము కాక వీపును చూపిస్తున్నాము:**

1. యిర్మీయా 2:27 వారు నా తట్టు ముఖము త్రిప్పుకొనక వీపునే త్రిప్పుకొనిరి; అయినను ఆపత్కాలములో– లేచి మమ్మును రక్షింపుమని వారు మనవి చేయుదురు.

**అన్యదేవతలకు ముఖము– యెహోవాకు వీపు చూపిస్తున్నాము:**

2. యెహె 8:16 యెహోవా మందిరపు లోపలి ఆవరణములో నన్ను దింపగా, అక్కడ యెహోవా ఆలయ ద్వారము దగ్గరనున్న ముఖ మంటపమునకును బలిపీఠమునకును మధ్యను ఇంచుమించు ఇరువది యయిదుగురు మనుష్యులు కనబడిరి. వారి వీపులు యెహోవా ఆలయము తట్టును వారి ముఖములు తూర్పుతట్టును తిరిగి యుండెను; వార తూర్పున నున్న సూర్యునికి నమస్కారము చేయుచుండిరి.

**దేవునికి వీపును చూపించువారికి కలుగు శిక్ష:**

**లోబడని వీపులను దేవుడు వంచుతాడు:**

రోమా 11:10 వారు చూడకుండునట్లు వారి కన్నులకు చీకటి కమ్మును గాక. వారి వీపును ఎల్లప్పుడును వంగిపోవునట్లు చేయుము అని దావీదు చెప్పుచున్నాడు.

ఈ లెంటులో కన్నీరు విడుచుచు దుంఖించుచు ఉపవాసము వుండి మన:పూర్వకముగా దేవుని వైపునకు తిరుగుటకు మనలను సిద్ధపరచుకుందాం.